నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

రసూల్‌పురా: విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా శాంతినికేతన్ 11 కేవీ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు శాంతినికేతన్, బాలంరాయి, ధనలక్ష్మి కాలనీ, వైజయంతి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు సికింద్రాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మురళీ కృష్ణ తెలిపారు. అదేవిధంగా యాదమ్మనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీ, ముత్యం రెడ్డి నగర్, టెలికం కాలనీ, సన్‌రైజ్ ఎన్‌క్లేవ్, పద్మావతి కాలనీ, కానాజీగూడ, పరిసర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, అంబేద్కర్ నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు అంబేద్కర్‌నగర్, టీచర్స్‌కాలనీ లక్ష్మినగర్, అడ్డగుట్ట, పాలిటెక్నిక్ కాలేజి ఫీడర్ పరిధిలోని ముస్లీం గ్రేవ్‌యార్డ్ ఏరియా, పాలిటెక్నిక్ కాలనీ, టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పంచశీల్ కాలనీ, హెచ్‌ఎంటీ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన దళిత చైతన్య సంఘం ప్రతినిధులు



సనత్‌నగర్: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను దళిత చైతన్య సంఘం రాష్ట్ర ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ నేతృత్వంలో సికింద్రాబాద్‌లోని జరిగిన ఓ కార్యక్రమంలో గవర్నర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. అలాగే ప్రజా సమస్యలపై దళిత చైతన్య సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు.

బీసీలకు అట్రాసిటీ లాంటి చట్టం అవసరం

సీఎంకు బీసీ నేత జాజుల లింగంగౌడ్ లేఖ

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ, ఎస్టీ మాదిరి బీసీలకు అట్రాసిటీ చట్టం అవసరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఓయూలో ఆయన సీఎం రేవంత్ రెడ్డికి ఈ మేరకు లేఖ రాశారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ కులం పేరుతో బీసీలను దూషిస్తే చట్ట ప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ యువ నేతలు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి నేత గోద రవీందర్ పాల్గొన్నారు.

దేవనార్ పాఠశాలలో పండ్ల పంపిణీ



విద్యార్థులకు పండ్లను పంపిణీ చేస్తున్న బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి

సనత్‌నగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా బేగంపేట మయూరి మార్గ్‌లోని దేవనార్ అంధుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పండ్లను పంచిపెట్టారు. అంతకుముందు బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ కుమార్‌యాదవ్‌లు అంధ విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, రాజయ్య, నరేష్, రఘునాథ్, కృష్ణ, బంగారి శ్రీను, బాలరాజు, పేపర్ శ్రీను, బీరస్వామి, శశికుమార్, సత్యనారాయణ, బాబా, జహంగీర్‌బాబా పాల్గొన్నారు.

నేడు చలో విద్యుత్ సౌధ

బంజారాహిల్స్: తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ (టీవీఏసీ) జేఏసీ ఆధ్వర్యంలో గురువారం చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ చైర్మన్ ధన్‌రాజ్, కన్వీనర్ శంకర్‌నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్, టి.శ్రీనివాస్, ఖాదర్‌ఖాన్, ఫైసలుల్లాఖాన్, నందీశ్వర్‌రెడ్డి వాల్‌పోస్టర్ల ద్వారా చలో విద్యుత్ సౌధపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే అనేక పోరాటాల ద్వారా యాజమాన్యం, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలకూ వినతిపత్రాలను కూడా ఇచ్చామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే తమకు ఆర్టిజన్ కన్వర్షన్ ఇచ్చి న్యాయం చేయాలన్నారు.

లష్కర్‌కు మరో రెండు ఆసుపత్రులు

- కొద్దిరోజుల్లో అడ్డగుట్ట ఆసుపత్రి నిర్మాణ పనులు
- ఆ తరువాత లాలాపేటలో నిర్మాణానికి ఆమోదం



సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలో 70 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతంగా జరుగుతున్న తరుణంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి మరో రెండు మల్టీస్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రులు వస్తున్నాయి. అత్యధిక మంది పేద మధ్య తరగతి ప్రజలు నివసించే అడ్డగుట్ట, లాలాపేట ప్రాంతాల్లో ఈ ఆసుపత్రులను నిర్మించనున్నారు. దీంతో నియోజకవర్గంలో అధునాతన సదుపాయాలు కలిగిన ఆసుపత్రులు ఏర్పాటు అవుతుండడం పట్ల అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

- వాస్తవానికి ఈ రెండు ఆసుపత్రుల నిర్మాణానికి 2023లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. పలు సాంకేతిక సమస్యల కారణంతో నిర్మాణం పనులు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి. రెండేళ్ల అనంతరం ఈ రెండు ఆసుపత్రుల నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

రెండు చోట్ల 30 పడకల ఆసుపత్రులు

రెండు ప్రాంతాల్లో 30 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నారు. ఇందుకోసం ఒక్కో ఆసుపత్రికి రూ.13.03 కోట్ల నిధులు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలోనే నిధుల కేటాయింపు జరిగినప్పటికీ తాజాగా పనులు ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

- అడ్డగుట్టలో ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొనసాగుతుంది. ఎక్కువ సంఖ్యలో మురికివాడలు ఉన్న ఈ ప్రాంతంలో ఒకే ఒక వైద్యుడి నేతృత్వంలో సాధారణ వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కొద్ది రోజుల్లో ఒక్కడి హెల్త్ సెంటర్ సేవలను వేరే భవనంలోకి బదలాయించి, పాత భవనాన్ని నేలమట్టం చేసి కొత్త భవన నిర్మాణం పనులు ప్రారంభించనున్నారు.
- లాలాపేటలో ఇప్పటికే రెండు ఆసుపత్రులు ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒక భవనంలో, 10 పడకల ప్రసూతి వైద్యశాల మరో భవనంలో కొనసాగుతున్నాయి. అడ్డగుట్ట ఆసుపత్రి పనులు ప్రారంభించిన కొద్ది రోజుల్లో లాలాపేటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టీ.పద్మారావుగౌడ్ తెలిపారు.

రెండు దశాబ్దాల అనంతరం...

అడ్డగుట్టలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 2004లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. అప్పటి సీఎం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో అప్పుడు మొదటిసారి గెలిచిన టీ.పద్మారావుగౌడ్ విశాలమైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసి అందులో ఆసుపత్రి నిర్మాణం కోసం కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.

- ఆ స్థలం తమది అంటూ ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో ఆసుపత్రి నిర్మాణం పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ స్థల వివాదానికి తెరపడలేదు. ఎట్టకేలకు ప్రస్తుత ఆసుపత్రి స్థలంలోనే 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభం అవుతుండడంతో అడ్డగుట్ట వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రభుత్వానికి ప్రైవేటు సహకారం తోడవ్వాలి

- ఎమ్మెల్యే శ్రీగణేశ్



విద్యార్థినిలకు స్కాలర్‌షిప్పులు అందజేస్తునన ఎమ్మెల్యే శ్రీగణేశ్

కంటోన్మెంట్: ప్రభుత్వానికి ప్రైవేటు సహకారం తోడైతేనే సమాజ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. మారేడ్‌పల్లిలోని పద్మశాలి కళ్యాణమండపంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేశ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 3900 మంది బాలికలకు రూ.3.14 కోట్లను స్కాలర్‌షిప్ లుగా పంపిణీ చేయం అభినందనీయం అన్నారు. మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద బాలికల విద్య పట్ల, మహిళా సాధికారిత పట్ల చూపిస్తున్న శ్రద్ధను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మలబార్ సిబ్బంది, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, టీచర్లు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తా



అంబర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్: దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. బుధవారం అంబర్ నగర్‌లోని ఏకశిల మెడికల్ హాల్ వీధిలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. చెత్తాచెదారాన్ని రోడ్లపై పడేకుండా చెత్త తరలింపు ఆటోల్లోనే వేయాలని ప్రజలకు చెప్పారు. ఈ పర్యటనలో డీఈఈ వెంకటేష్, రాంకీ టీమ్ దశరథ్, శానిటేషన్ సూపర్‌వైజర్ యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు సుజాత, మానస, వినోద్, సులోచన, సుమతి తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే శ్రీగణేశ్



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న వీధి వ్యాపారులు

కంటోన్మెంట్: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా, వీధి వ్యాపారాలు చేసుకునే వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టుల సమీపంలోని రహదారి వెంబడి కొనసాగుతున్న వీధి వ్యాపారులు బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఆయా దుకాణాలను తొలగించాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులు ఆదేశాలు జారీ చేయడంతో, ఎమ్మెల్యే జోక్యం చేసుకుని వీధి వ్యాపారాలు యథావిధిగా కొనసాగేలా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ఈ నేపథ్యంలో తనను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వీధి వ్యాపారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. కోర్టు సమీపంలోని రహదారిలో ట్రాఫిక్ జామ్‌లు కలగకుండా ఉండటంతో, ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఆక్రమించొద్దన్నారు. వాహనదారులు, పాదచారులకు ఇబ్బందుల్లేకుండా కొనసాగించే దుకాణాల వారికి మాత్రమే సహకారం అందిస్తామన్నారు.

గ్రూప్-4 ఉద్యోగులకు వేతనాలు చెల్లించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ నాన్ టీచింగ్ ఉద్యోగాల్లో చేరిన గ్రూప్-4 అభ్యర్థులకు వేతనాలు చెల్లించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) రాష్ట్ర అధ్యక్షులు నక్క శ్రీశైలంయాదవ్ డిమాండ్ చేశారు. ఉద్యోగంలో చేరి మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలతో పాటి కంట్రీబ్యూటరీ పింఛను స్కీంను (సీపీఎస్) అమలు చేయాలని, హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు.

దుబాయ్‌కి బయలుదేరిన క్రీడాకారులు

చిలకలగూడ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగే అంతర్జాతీయ కరాటే యూత్ లీగ్ పోటీలలో పాల్గొనేందుకు క్రీడాకారులు బుధవారం బయలుదేరారు. దుబాయ్ ఫుజైరాలోని జైయిద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 20 నుంచి 23వరకు నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ కరాటే యూత్‌లీగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో విజయం సాధించి భారత్‌కు తిరిగి రావాలని ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, క్రీడాకారులు కోరారు.

ఇంటిముందు పార్కింగ్ వద్దన్నందుకు చితకబాదారు

బంజారాహిల్స్: తన ఇంటి ముందు పార్కింగ్ చేయవద్దని చెప్పిన యజమానిపై దాడిచేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రోడ్డునెంబర్-11లోని సెర్వీ హోటల్ వెనుక నివసించే ఖలీల్‌బాషా అనే వ్యక్తి ఇంటి ముందు ఈ నెల 17న మధ్యాహ్నం కొంతమంది బైక్‌లపై వచ్చి గేటు ముందు పార్కింగ్ చేశారు. ఇందుకు ఖలీల్‌పాషా అభ్యంతరం వ్యక్తం చేసి ఇక్కడి నుంచి తొలగించాలని కోరగా కోపోద్రిక్తులైన వారు ఖలీల్‌ను చితకబాదారు. అంతటి తో ఆగకుండా కర్రలతో కొడుతూ అంతు చూస్తా మని బెదిరించారు. తాము పోలీసు ఆఫీసర్లమని అంటూ తప్పుడు హెచ్చరికలు జారీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

మాలలు, మాల ఉపకులాలకు అన్యాయం



మాట్లాడుతున్న మందాల భాస్కర్.

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాలలు, మాల ఉపకులాలకు అన్యాయం జరిగిందని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ కాలన్ని పొడిగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీ కుల గణన పై ఉన్న శ్రద్ధ ఎస్సీ కులగణన పై లేదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్, అంసా ఓయూ అధ్యక్షులు నామ సైదులు పాల్గొన్నారు.

మాజీ ఐఏఎస్ అధికారికి అరుదైన గౌరవం



డాక్టర్ లక్ష్మీకాంతం

సనత్‌నగర్: అత్యంత ప్రతిష్టాత్మకమైన లా-రీ యూనియన్ ప్రపంచ వ్యాపార సదస్సుకు మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ లక్ష్మీకాంతంకు ఆహ్వానం అందింది. ఈ ఏడాది మార్చి 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు మారిషస్‌కు దగ్గరలో ఉన్న లా-రీయూనియన్ (ఫ్రెంచ్ ద్వీపం)లో ఈ సదస్సు జరగనుంది. దీనికి హాజరుకావాల్సిందిగా లక్ష్మీకాంతంకు ఆహ్వానం పలికారు. ప్రస్తుతం ఆయన యూరోప్‌లో భారతదేశం పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించి యూరప్ ఇండియా సెంటర్ వేదికగా జరిగే అంతర్జాతీయ వాణిజ్యం, వ్యాపార కూటమికి ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ మూడు రోజుల సదస్సులో లా-రీయూనియన్‌లో ఉన్న ముఖ్యమైన వ్యాపార సంస్థలు, పారిశ్రామిక మండలాలను సందర్శిస్తారు.

పచ్చని వనంలో పొగ,మంటలు...!



చెత్తకాలుతుండగా వెలువడుతున్న పొగ



మంటలకు కాలుతున్న పచ్చని చెట్లు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పచ్చని వనంలో పొగ, మంటలతో వాయు కాలుష్యం నెలకొంటోంది. క్యాంపస్‌లోని హాస్టల్స్ పరిసరాలు, కార్యాలయాలు, ల్యాండ్‌స్కేప్ గార్డెన్ తదితర ప్రాంతాలలో చెత్తను మగ్గపెట్టి ఎరువులా వాడకుండా కాల్చి పొగ, మంటలతో కాలుష్యానికి కారణమవుతున్నారు. ల్యాండ్‌స్కేప్ గార్డెన్‌వద్ద చెత్తను కాల్చడం వలన పచ్చని చెట్లు, మొక్కలకు నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికైనా చెత్తను తగులబెట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు, స్థానికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

ఓయూ పరిశోధక విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు



చండీఘఢ్ సదస్సులో ఓయూ విద్యార్థుల బృందం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీ సివిల్ ఇంజినీర్ విద్యార్థులు, అధ్యాపకుల పరిశోధన పత్రాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు అధికార వర్గాలు బుధవారం తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ ప్రొ.శశికాంత్ నేతృత్వంలోని విద్యార్థులు తయారు చేసిన పరిశోధన పత్రాలు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్స్ ఇంజినీర్స్ (ఏఎస్‌సీఈ)లో ప్రచురితమైనట్లు పేర్కొన్నారు. సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ అనే అంశం పై చండీగఢ్‌లో జరిగిన అంతర్జాతీ సదస్సులో అధునాతన ఐవోటీ సాంకేతికతలోని సమస్యలకు పరిష్కారాలు చూపుతూ ఓయూ బృందం ఈ అధ్యాయనం చేసినట్లు తెలిపారు.

సాయన్నకు ఘన నివాళి



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రసూల్‌పురా: పేదలకు సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో పన్నెండు వందల డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి కృషిచేసిన దివంగత ఎమ్మెల్యే సాయన్నకే దక్కుతుందని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్. శ్రీనివాస్ అన్నారు. సాయన్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో బుధవారం ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రసూల్‌పురా డబుల్‌బెడ్‌రూం ఇళ్ళసముదాయం వద్ద టీఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాయన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇఫ్లూలో సదస్సు ప్రారంభించిన గవర్నర్



ఇఫ్లూలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర గవర్నర్

ఉస్మానియా యూనివర్సిటీ: ద ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజస్ సెంట్రల్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సుకు ఇఫ్లూ ఇంఛార్జి వీసీ ప్రొ. హరిబండి లక్ష్మీ అధ్యక్షత వహించగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అనంతరం ఇఫ్లూ క్యాంపస్‌లో మొక్కను నాటి తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కెనడాకు చెందిన ఇండాలజిస్ట్ జఫ్రీ ఆర్మ్‌స్ట్రాంగ్, రిజిస్ట్రార్ ప్రొ.నరసింహారావు పాల్గొన్నారు.

4 కిలోల గంజాయి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావెద్

సికింద్రాబాద్: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు నిందితుడి నుంచి 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జీఆర్‌పీ డీఎస్పీ ఎస్ఎన్ జావెద్, ఇన్‌స్పెక్టర్ బి.సాయీశ్వర్‌గౌడ్ బుధవారం తెలిపిన మేరకు..

రైల్వేస్టేషన్‌లో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఒడిశ్శాకు చెందిన లంబోదర్ జెనా (43) అనుమానాస్పద లగేజీతో పట్టుబడ్డాడు. తనిఖీలో రూ. లక్ష విలువ చేసే గంజాయి ప్యాకెట్లు బయట పడ్డాయి. ఒడిశ్శాలో గంజాయి ప్యాకెట్లు కొనుగోలు చేసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్ చేరుకున్నానని నిందితుడు చెప్పాడు. భువనేశ్వర్‌కు తరలించేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వేచి చూస్తున్నట్లు అంగీకరించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

వైద్యురాలిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

అమీర్‌పేట: వైద్యురాలిని ఇన్‌స్టాగామ్ ద్వారా వేధిస్తున్న వ్యక్తిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన మేరకు.. నంద్యాల జిల్లాకు చెందిన 27 ఏళ్ల డాక్టర్ ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ అమీర్‌పేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్‌గా పనిచేస్తోంది. ఆమెకు అదే ఆసుపత్రిలో స్టోర్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్న కడపకు చికాటి ప్రతాప్ నాయుడు(29)తో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లు స్నేహంగా ఉన్నారు. ఆ తరువాత వైద్యురాలిపై అనుమానంతో వేధించడం ప్రారంభించాడు. దీంతో ఆమె అతనిని దూరం పెట్టింది. ఈ కోపంతో ఆమెతో గతంలో దిగిన ఫోటోలు, ఫోన్ నంబరును ఇన్‌స్టాగ్రామ్‌లో ఫేక్ ఐడీ ద్వారా అప్‌లోడ్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో వెల్లాల రామ్మోహన్..



ఛప్రతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకల్లో బీజేపీ నాయకులు..



శివాజీనగర్‌లో నివాళులర్పిస్తున్న స్థానిక నాయకులు

స్ఫూర్తి ప్రదాత.. ఛత్రపతి శివాజీ..

సనత్‌నగర్: ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రాన్ని పాటించి పరిపాలన చేసిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సనత్‌నగర్ నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ధైర్యానికి, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమైన చత్రపతి శివాజీని వాడవాడలా కీర్తించారు.



జెక్‌కాలనీలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



సీతాఫల్‌మండి కార్పోరేటర్ హేమ, బీఆర్ఎస్ శ్రేణులు



లాల్‌బజార్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్



బొల్లారం చింతల్ బజార్‌లో ..